హామీలు నెరవేర్చండి

■ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, జనవరి 29: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా బీఆర్ఎస్ పార్టీని విమర్శించడమే పనిగా పెట్టుకుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్‌వైఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్ విజయోత్సవ సభ నిర్వహించారు. ప్రతిఒక్కరూ కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే తెలంగాణ ప్రజల వాణి వినిపించడానికి వీలుంటుందని తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం పడుతుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన పెట్టకుండా సర్పంచ్‌లకు బాధ్యత ఇవ్వాలన్నారు. లేదంటే పాలన కుంటు పడుతుందని కోరారు. కాంగ్రెస్ పార్టీ బీజేపీ కుమ్మక్కై పనిచేస్తున్నాయని.. అందుకు నిదర్శనం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని.. లేదంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ప్రజా పాలనలో ఆరు గ్యారంటీల దరఖాస్తులు మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేశారని.. తెల్ల కాగితాలపై ఇచ్చిన దరఖాస్తుల ఎందుకు ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్కటీ నెరవేర్చడం లేదన్నారు. కాంగ్రెస్ మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతాయన్నారు. బీఆర్ఎస్ నాయకులను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, మహేశ్వరం ఎంపీపీ సునీత ఆంధ్యానాయక్, బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, ఉపాధ్యక్షులు చంద్రయ్య, లక్ష్మీనర్సింహా రెడ్డి, మీర్‌పేట అధ్యక్షుడు కామేశ్‌రెడ్డి, మహేశ్వరం అధ్యక్షుడు రాజు నాయక్, కందుకూరు అధ్యక్షుడు జయేందర్, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఆర్కేపురం అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్, మల్లేశ్ యాదవ్, ముద్ద పవన్, సురేందర్ రెడ్డి, పాండు, కార్పొ

విజయోత్సవ సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నేడు విద్యుత్ కోతలు

సైదాబాద్, జనవరి 29: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆస్మాన్ ఘడ్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డీఈఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ జఫ్రీ హాస్పిటల్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, 11కేవీ నూర్‌ఖాన్ బజార్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, 11కేవీ ఫర్హాత్‌నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు, 11కేవీ టీబీ హాస్పిటల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11కేవీ బీబీ కా హల్వా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సా యంత్రం 6గంటల వరకు వరకు వి ద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

నేడు కందుకూరుకు మంత్రి శ్రీధర్‌బాబు

కందుకూరు, జనవరి 29 : రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు నేడు కందుకూరులో పర్యటించనున్నారని మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, సర్పంచ్ ఏనుగు శ్రావణి తెలిపారు. ఉదయం 11గంటలకు దెబ్బడగూడ గ్రామంలో రూ.50లక్షతో ని ర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. కార్యక్రమానికి మండల పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్థిక సాయం

ఎల్బీనగర్, జనవరి 29: షోలాపూర్‌లో జరిగిన ప్రమాదంలో తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడిన భారతికి జయచంద్రారెడ్డి చారిబటుల్ ట్రస్టు ద్వారా ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలారెడ్డి సోమవారం తన కార్యాలయంలో ఆర్థిక సహాయం అందజేశారు.

రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌దే

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, జనవరి 29: ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. తొమ్మిదిన్నరేండ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేయని పని.. సీఎం రేవంత్ రెడ్డి ఏం చేశారని అన్నారు. జిల్లెలగూడలోని ఎస్‌వైఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌ను తిట్టడమే పనిగా కాంగ్రెస్ మంత్రులు పెట్టుకున్నారన్నారు. గతంలో కేసీఆర్ చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. మిషన్ భగీరథ నీళ్లు ఎవరు తీసుకొచ్చారో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చమంటే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

భైరామల్‌గూడ చెరువును సందర్శించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చెరువులోకి మురుగు చేరకుండా చర్యలు

చంపాపేట, జనవరి 29: చెరువులోకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకుంటామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి తెలిపారు. సోమవారం భైరమాల్‌గూడ చెరువును సందర్శించి మాట్లాడారు. భైరమాల్‌గూడ చెరువులోకి ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరు కలువకుండా కృష్ణానగర్ కాలనీ, భైరమాల్‌గూడ, శుభం ప్యాలెస్ పక్క నుంచి నేరుగా సరూర్‌నగర్ చెరువు వరకు ప్రత్యేకంగా నాలుగు ఫీట్ల యూజీడీ పైపులైన్ ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఈ పైపులైన్‌కు సంబంధించి భైరమాల్ గూడ చెరువు వద్ద చిన్న జంక్షన్ కూడా కట్టించానని తెలిపారు. జంక్షన్లు శుభ్రం చేయకపోవడంతో చెత్త పేరుకుపోయిందన్నారు. కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ పాలకమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ఇరిగేషన్ విభాగం డీఈ పవన్, ఈఈ కోటేశ్వరరావు, జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ ఉప కమిషనర్ దశరథ, వాటర్ వర్క్స్ అధికారులు, నాయకులు సుంకోజు కృష్ణమాచారి, ముడుపు రాజిరెడ్డి, బొంబాయి, సతీశ్, చేగోని మల్లేశ్ గౌడ్, ఉమామహేశ్వర్, వెంకట్‌రెడ్డి, నిషికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బాలుడిని పరామర్శించిన ఎమ్మెల్యే..

మన్సూరాబాద్, జనవరి 29: మాంజా దారం మెడకు చుట్టుకుని తీవ్రగాయాలకు గురైన బాలుడు అంజన్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. తల్లిదండ్రులతో కలిసి 20 నెలల బాలుడు బైక్‌పై వెళ్తుండగా దుర్గటన జరిగిన విషయం విధితమే. ప్రమాదంలో తండ్రి శ్యామ్‌కు వేలు తెగి గాయాలయ్యాయి. మెరుగైన వైద్య సహాయం అందజేయాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ఖిల్లా మైసమ్మ ఆయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఆర్కేపురం/చంపాపేట, జనవరి 29: మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పనిచేసినందుకు నియోజకవర్గ ప్రజలు తనకు సంపూర్ణ మద్దతు తెలిపారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తెలిపారు. శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లోని ఖిల్లా మైసమ్మ దేవాలయంలో సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తించి తనకు ప్రజలు బాసటగా నిలిచారని చెప్పారు. తనమీద నమ్మకంతో మూడోసారి గెలిపించిన నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ముకాకుండా నిరంతరం ప్రజలు అందుబాటులో ఉంటూ రంగారెడ్డి జిల్లాలోనే మహేశ్వరాన్ని నంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో వేలాదిమందికి ఉపాధి కల్పించడంలో భాగంగా హైటెక్‌సిటీని తలపించే విధంగా ఫ్యాబ్‌సిటీతో పాటు ఎన్నో కంపెనీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్, షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెంటూరి రవీందర్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్, నియోజకవర్గ వర్కింగ్ మహిళా అధ్యక్షురాలు పటేల్ సునీతారెడ్డి, కొండ్ర శ్రీనివాస్, సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, ముప్పిడి లింగస్వామిగౌడ్, ఎం.ఏ.సాజీద్, పెంబర్తి శ్రీనివాస్, చామల శైలజారెడ్డి, పుష్పలతారెడ్డి, మహేందర్‌రెడ్డి ఉన్నారు.

ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో..

అదే విధంగా కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ధర్మకర్తలు అర్చకులతో కలిసి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోగి రెడ్డి అంజిరెడ్డి, మేకల యాదగిరి, సంబరాజు శైలజ, చీర తిరుమలేశ్, బిల్లకంటి కిరణ్‌కుమార్, చేగోని సురేశ్‌గౌడ్, మీర్‌పేట కార్పొరేటర్లు అనిల్ యాదవ్, బొక్క రాజేందర్‌రెడ్డి, సిద్దాల లావణ్య, బైగళ్ల బాలమణి, శేఖర్‌రెడ్డి, కామేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు ప్రత్యేక కాంప్లెక్స్

కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

మలక్‌పేట, జనవరి 29: వీధి వ్యాపారులకు ప్రత్యేక వెండింగ్ జోన్ ఏర్పాటు చేస్తున్నామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల తెలిపారు. సోమవారం వాహెద్‌నగర్‌లోని మూసీ తీరం పక్కన రూ.3.96కోట్ల ఎమ్మెల్యే నిధులతో ప్రత్యేక వెండింగ్ జోన్(కాంప్లెక్స్ నిర్మాణానికి)కు ఎంఐఎం డివిజన్ అధ్యక్షుడు షఫీతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ప్రత్యేక స్థలం లేకపోవడంతో రోడ్ల పక్కనే వ్యాపారాలు నిర్వహించడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని. ప్రత్యేక వెండింగ్ జోన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీధి వ్యాపారులందరికీ ప్రత్యేక గుర్తింపు కార్డులు కూడా ఇవ్వనున్నామని తెలిపారు.

ప్రజావాణిలో ఆరు ఫిర్యాదులు

ఎల్బీనగర్, జనవరి 29: ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం ప్రజావాణిలో ఆరు ఫిర్యాదులు అందాయి. సోమవారం ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో దరఖాస్తుదారులు తమ ఫిర్యాదులను అందజేశారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన ఐదు ఫిర్యాదులు, మరొకటి ఇంజినీరింగ్ విభాగం ఫిర్యాదులు అందాయి. కాప్రా 1, హయత్‌నగర్ 2, ఎల్బీనగర్ 1, ఎల్బీనగర్ జోనల్‌లో 1 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులను స్వీకరించిన జోనల్ కమిషనర్ పంకజ సంబంధిత విభాగాలకు పంపుతున్నామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మూడు సర్కిల్ కార్యాలయాల్లోనూ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.

దరఖాస్తులను స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్ పంకజ

దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వామ్యం చేయాలి

హయత్‌నగర్, జనవరి 29: దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వామ్యం చేయాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ శక్తివందన్ కార్యక్రమం రాష్ట్ర స్థాయి వర్క్‌షాపు హయత్‌నగర్ డివిజన్‌లోని ఎస్‌పీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. దేశంలో మహిళల శక్తిని గుర్తిస్తూ డ్వాక్రా గూపుల్లోని మహిళలను సేవాదృక్పథంలో ఎన్జీవోస్‌లో వర్క్ చేసే మహిళలను అనుసంధానం చేస్తూ గ్రామ స్థాయి వరకు శక్తివందన్ కార్యక్రమాన్ని తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందన్నారు. తెలంగాణలోని ప్రతి మహిళకు చేరే విధంగా దేశాభివృద్ధిలో వారిని భాగస్వామ్యం చేసే విధంగా శక్తి వందన్ అభియాన్ ప్రణాళిక రూపొందించబడిందని వివరించారు. తెలంగాణ సంఘటన్ మంత్రి చంద్రశేఖర్ జీ, స్టేట్ జనరల్ సెక్రటరీ ప్రేమేందర్‌రెడ్డి, స్టేట్ సెక్రటరీ ఆకుల విజయ, కోఆర్డినేటర్ సుహాసినిరెడ్డి, వివిధ కోఆర్డినేటర్లు హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, బండారు రాధిక, గీత కళ్యాణం, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి పాల్గొన్నారు.

హయత్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

శివారు కాలనీల అభివృద్ధే ధ్యేయం

సమస్యలను తెలుసుకుంటున్న మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, జనవరి 29: హయత్‌నగర్ పరిధి సిరిహిల్స్‌కాలనీ, పవనగిరిపేజ్-3, శివంహిల్స్‌కాలనీల్లో సోమవారం కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పర్యటించి అక్కడి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివారు కాలనీల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలకు పూర్తిస్తాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీసీరోడ్డు, యూజీడీ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. సదరు పనులు పూర్తి కాగానే సీసీరోడ్ల నిర్మాణాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీలవాసులు రాజిరెడ్డి, హరినాథ్, కృష్ణారెడ్డి, పీవీ రావు, రవీందర్‌రెడ్డి, సుధాకర్, నాయకులు ప్రవీణ్‌కుమార్, కడారి యాదగిరియాదవ్, సాయిరాం గౌడ్, రోహిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా రైతులకు ప్లాట్లు అప్పగించాలి

ఆర్డీవో సూరజ్ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

కందుకూరు, జనవరి 29: ఫార్మాసిటీ ఏర్పాటు కోసం భూములు ఇచ్చిన రైతులకు ఎకరా భూమికి 121గజాల అలాట్‌మెంట్ పత్రం ఇచ్చారని వారందరికీ ప్లాట్లు అప్పగించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆర్డీవో సూరజ్ కుమార్‌కు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి డి.రాంచంద్ ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎకరాకు 121గజాల చొప్పున సర్టిఫికెట్లు ఇచ్చిందని.. వారికి ప్లాట్లు అప్పగించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కందుకూరు, నేదునూరు గ్రామాల్లో పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చారని వారికి స్థలం చూపించలేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించి పట్టా సర్టిఫికెట్లు ఉన్న వారికి ప్లాట్లు చూపించి పేదలను ఆదుకోవాలని కోరారు. కార్యదర్శి అంకగల్ల కుమార్, నాయకులు శ్రీనివాస్, సాయిలు, యాదయ్య, జంగయ్య పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్‌తో చర్చిస్తున్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

ఆర్కేపురం, జనవరి 29 : డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు కృషి చేయాలని సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ తెలిపారు. ప్రజావాణిలో భాగంగా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పెండింగ్ రోడ్లు, కమ్యూనిటీ హాల్, పార్కు పనులు, అక్రమ పార్కింగ్, అక్రమ నిర్మాణం, అక్రమ డ్రైనేజీ కనెక్షన్, రోడ్డు ఆక్రమణ, శానిటేషన్ సమస్యలపై జోనల్ కమిషనర్‌తో చర్చించడం జరిగిందన్నారు. డివిజన్‌లోని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. జోనల్ కమిషనర్‌కు వివరించిన సమస్యలపై సానుకూలంగా స్పందించారన్నారు.

చైన్‌స్నాచింగ్‌లు జరగకుండా చర్యలు తీసుకోవాలి

డీసీపీ ప్రవీణ్‌కుమార్‌ను కలుసుకుని శాలువాతో సన్మానించిన కార్పొరేటర్ అరుణ

మన్సూరాబాద్, జనవరి 29: ఎల్బీనగర్ డీసీపీ సీహెచ్. ప్రవీణ్‌కుమార్‌ను నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నాగోల్ డివిజన్ మమతానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నాగోల్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందిని పెంచాలని కోరారు. కాలనీల్లో పెట్రోలింగ్‌ను పెంచడంతో పాటు యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారకుండా తగిన చర్యలు చేపట్టాలని డీసీపీని కోరారు. శివారు ప్రాంతాల్లో ఈ మధ్య కాలంలో చైన్‌స్నాచింగ్‌లు జరుగుతుండటంతో మహిళలు ఆందోళన చెందుతున్నారని.. చైన్‌స్నాచింగ్‌ల బారిన పడకుండా ఉండేందుకు మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నాయకులు సిద్దాల ఐలయ్య, పాల్వాయి సంజీవరెడ్డి, రాము గౌడ్, మనోజ్, అశోక్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలన

సైదాబాద్, జనవరి 29: సైదాబాద్ డివిజన్ పరిధిలోని లోకాయుక్త కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతనంగా వేసిన వీడీసీసీ రోడ్డు క్యూరింగ్ సరిగా జరిగే విధంగా, పనుల్లో నాణ్యత పాటించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, కాలనీవాసులు రవీందర్, దేశ్‌పాండే, గోవర్ధన్ రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కందుకూరు సీఐగా మక్బూల్ జానీ

కందుకూరు, జనవరి 29 : కందుకూరు పోలీస్ స్టేషన్ నూతన సీఐగా మక్బూల్ జానీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి బదిలీపై రాచకొండ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్‌కు వెళ్లిన విషయం విధితమే.

అపూర్వ సమ్మేళనం

కందుకూరు, జనవరి 29: తిమ్మాపూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1997-1998సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి బాగోగులు తెలుసుకొని సహపంక్తి భోజనం చేశారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

కందుకూరు, జనవరి 29 : అన్నోజిగూడ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన కాకి సదానంద స్వామి ముదిరాజ్ ఉచితంగా పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. పేద విద్యార్థులను ఆదుకుంటానని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం, సిటిజన్ కౌన్సిల్ కో-ఆర్డినేటర్ ఢిల్లీ శివకుమార్, కిషన్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సదానంద స్వామి

ఐవీఎఫ్ నూతన కార్యవర్గం

మన్సూరాబాద్, జనవరి 29: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) తెలంగాణ స్టేట్ మహిళా విభాగం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ప్రకటించారు. ఐవీఎఫ్ తెలంగాణ స్టేట్ మహిళా విభాగం చీఫ్ అడ్వైజర్‌గా మణిమాల, ప్రధానకార్యదర్శి మంజుల, కోశాధికారిగా జగతి, సీనియర్ ఉపాధ్యక్షురాలిగా పావని, ఉపాధ్యక్షురాలిగా పల్లవి, సలహాదారులుగా ఎం.శైలజ, అనిత, అదనపు సలహాదారులుగా అర్చన, ఆధ్మాత్మిక కమిటీ చైర్మన్‌గా శాంతి, కో-ఆర్డినేటర్‌గా నళిని, కార్యనిర్వాహక కార్యదర్శిగా వినోద, పీఆర్ఓగా సరిత, కార్యవర్గసభ్యురాలిగా తులసి నియమితులయ్యారు. ఉప్పల శ్రీనివాస్ గుప్తా నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ మహిళా విభాగం ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి, ఐవీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR
O.S. No. 694 of 2020

Between:
Ch. Manjula
...Plaintiff
And
Akanti Anil & Others
...Defendants

To
1. Akanti Anil, S/o A. Chakrapani, Aged about 54 years, Occ: Business, R/o H.No.23-5-1072, Gowlipura, Charminar, Hyderabad.
2. Syed Omar, S/o Syed Rafeeq, Aged about 30 years, Occ: Business, R/o H.No.18-12-418/D/9/2/A, Hafeez Baba Nagar, Bandlaguda, Hyderabad.
3. Samrin Fatima, D/o Mohd. Muqeemuddin, Aged about 52 years, Occ: Business, R/o H.No. 6-3-597/D/3, Anandnagar Colony, Khairatabad, Hyderabad (Defendant Nos. 1,5 & 7)

Please take notice that the above named Plaintiff filed the suit for declaration and perpetual injunction in respect of the suit schedule properties therein. The case is posted to 02.02.2024 you are hereby directed to appear before the Hon'ble Court on that day at 10.30 a.m. either in person or through Advocate. Otherwise the matter will be decided ex parte.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of the Plot No.21, admeasuring 150 Sq.yards, Plot No.22, admeasuring 150 Sq. yards and Plot No.23, admeasuring 150 Sq.yards, total admeasuring 450 Sq.yards equivalent to 376.25 Sq. Mtrs., in Survey No.106/4, situated at Balapur village & Mandal, Ranga Reddy District and bounded by: North:Plot No.20, South: Plot No.24, East: Plot No.36, 37 & 38, West: 30' Wide Road.

//BY THE ORDER OF THE HON'BLE COURT//
M/s. D.MANI KUMAR, Advocate
G-1, CETS Apt.Chaitanyapuri,
Hyderabad- 500 060.Cell: **9848081775**
Email:manikumar.adv@gmail.com
24-01-2024, Hyderabad.